తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
01.10.2025 | పేజీలు : 08
Follow :

# గంగమ్మ ఒడికి గౌరమ్మ..



## ఊరూ వాడ అట్టహాసంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 29 (జనంసాక్షి) : తెలంగాణ ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ.. ప్రపంచంలో ఎక్కడా మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. కానీ తెలంగాణ అతివలకు బతుకమ్మ ఆ లోటును పూడ్చింది. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడచులు ఆడిపాడే వేడుక ఇది. ఎంగిలిపూలతో మొదలయ్యే బతుకమ్మ సంబురం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూల సింగిడి విరిసింది. తీరొక్క చెట్టుకు పూసిన పూలతో అక్కాచెల్లెళ్లు పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లు కొత్తశోభను సంతరించుకున్నాయి. ఆడ బిడ్డల బతుకమ్మ ఆటతో కాలనిలోని వివిధ వాడలు సందడిగా మారాయి. మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రి వేళ నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు, గంధాలు పూసుకుని మహిళలు సత్తుపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. ఏడాదంతా తమ బతుకును చల్లగా చూడాలని గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మను



బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు

వార్త 2లో

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదలు ఇంటిలో గౌరమ్మకు పూజ చేసిన అనంతరం కుటుంబ సభ్యులు బతుకమ్మను ఎత్తుకొని ప్రధాన కూడలి వరకు వచ్చి బతుకమ్మ పాటలతో ప్రారంభిస్తారు.తీరక పూలతో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను పూజిస్తూ రోజోక తీరు నైవేద్య సమర్పిస్తారు. గ్రామాల్లో, పట్టణాలలో, విద్యుత్ దీపాల అలంకరణతో అంబరాన్నంటిన సంబరాలు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధ తో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు సోమవారం రాత్రి ప్రారంభించి మంగళవారం వేకో జామున నిమజ్జనం వరకు మహిళలు, పిల్లలు, యువత, బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఓకే సి పువ్వేసి చందమామ పోతే ఓతివిగాని మళ్లీ ఎప్పుడు వస్తావు గౌరమ్మ అంటూ బతుకమ్మను నిమజ్జనం చేశారు. - పెద్దపల్లి (జనంసాక్షి)






# ఎన్నికలు పూర్తి అయ్యే వరకు 'మోడల్ కోడ్'

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,సెప్టెంబర్ 30(జనంసాక్షి) : మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.




## స్వచ్ఛతా హీ సేవలో..

గోదావరిఖని, జనంసాక్షి :స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మంగళవారం పూల వ్యర్థాలను గౌతమినగర్‌లోని కంపోస్ట్ యార్డ్‌కు రామగుండం నగరపాలక సంస్థ తరలించింది. కంపోస్ట్ యార్డ్‌లో వీటిని సేంద్రీయ ఎరువుగా మార్చనున్నారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆర్‌జీ-1 ఏరియా వర్క్‌షాప్ ఆలయంలో నిర్వహించిన దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ శ్రద్ధాపూర్వక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు శాంతి,సమృద్ధి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి,దుర్గామాత చిత్రపటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్, డిప్యూటీ జీఎం జితేందర్‌సింగ్,ఇతర సింగరేణి అధికారులు, కార్మికులు, అనేకమంది స్థానిక భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.ప్రజల ఆశీర్వాదాలు, దేవికృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.





## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 30(జనంసాక్షి)** : సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు

**ఎలిగేడు,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** తీరొక్క పూలతో అలంకరణ చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులందరూ అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలిగేడు మండలంలోని వారి స్వగ్రామమైన శివపల్లి నివాసంలో బతుకమ్మను ఎత్తుకొని వేడుకలను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మరియు వారి సతీమణి పావని అలాగే ఎమ్మెల్యే తనయుడు గోపికృష్ణ రావు.


## గ్రూప్ - 1 ఉద్యోగం సాధించిన వంగ విష్ణువర్ధన్ కు సన్మానం



**వేములవాడ, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** గ్రూప్ – 1 ఫలితాలలో వేముల వాడ మున్సిపాలిటీ పరిధి లోని తిప్పాపురనికి చెందిన వంగ విష్ణువర్ధన్ సిద్దిపేట లో జిల్లా ఆడిట్ అధికారి గా నియామకమై ఉద్యోగం సాధించడం పట్ల వేములవాడ గోపా ( గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్)పట్టణ శాఖ, రేణుక మాత ఎల్లమ్మ గౌడ సంఘం వేములవాడ ఆధ్వర్యంలో వంగ విష్ణువర్ధన్ గౌడ్ తో పాటు తల్లిదండ్రులను వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగం సాధించిన వంగ విష్ణువర్ధన్ గౌడ్ మాట్లాడుతూ "తల్లిదండ్రుల దీవెనలతో వారి కష్టార్జితంతో కుటుంబ సభ్యుల సహకారంతో తాను దీక్షగా చదివి మంచి ఫలితాలు సాధించానని ఇది నా తల్లిదండ్రుల త్యాగానికి నేను సాధించిన ఫలితమని అన్నారు. ఇష్టపడి చదివితే ఏది కష్టం కాదని, ఇష్టంతో కష్టపడి చదివితే సాధించిన ఫలితం అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు దూలం సంపత్ , బత్తిని ఎల్లా గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రు తమ పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి త్యాగం వృధా కాకుండా దీక్షగా చదివి విష్ణువర్ధన్ లా సమాజాహితులుగా ఎదగాలని, కష్టపడి చదివి విష్ణు ప్రసాద్ నేటి యువతకు మార్గదర్శకంగా నిలిచారని, నేటి యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, సమాజం గర్వించే విధంగా చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా, మండల కార్యదర్శులు విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్, కైరి లింగయ్య గౌడ్, తీగల మల్లిఖార్జున్ గౌడ్, బాలుసాని తిరుపతి గౌడ్, పులి దేవయ్య గౌడ్, కరబూజ తిరుపతి గౌడ్, తీగల నాగార్జున గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్‌ను కలిసిన వ్యాళ్ల హరీష్‌రెడ్డి

**గోదావరిఖని, జనంసాక్షి :**తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత–రాజు ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి, పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను నగునూరి దంపతులు శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. నగునూరి నివాసంలో జరిగిన కార్యక్రమంలో హరీష్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి కాసేపు పార్టీ నేతలతో చర్చించారు.అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. అయితే ఇటీవల రామగుండం కార్పొరేషన్ జరుగుతున్న అవినీతి వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చించారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమవంతుగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పదవులు శాశ్వతం కాదని,ఈ ప్రాంత అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకెఎస్ కార్మిక నేతలు ఉన్నారు.



# గంగమ్మ ఒడికి గౌరమ్మ

వేడుకున్నారు. వివిధ వాడల్లో సిద్దివినాయకనగర్, మురళీచౌక్, రాణిరుద్రదేవి సర్కిల్, అల్లూరు, ఓల్డ్ షిర్కే, సంతోషినగర్, వెంకటేశ్వర ఆలయం, హనుమాన్ ఆలయం, శివాలయంనందు పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు, కోలాటాలతో బతకమ్మ ఆటలు ఆడారు. అదే విధంగా పలు ప్రధాన కూడళ్లలో, ఆలయాల్లో బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ సంబరాల్లో చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా ఆటలాడుతూ ఆనందంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. పలు చోట్ల రంగు రంగుల బతుకమ్మలు కనువిందు చేశాయి. అనంతరం బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాటు చేసిన పోతనకాలని బ్రిడ్జి వద్ద గల చెరువులో నిమజ్జనం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి తమ తల్లిగారి ఇంటికి వచ్చిన ఆడపడచులు తమ పిల్లా పాపలతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గంటల కొద్ది ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి ఆడపడుచులు వారి యొక్క భక్తిని చాటుకున్నారు. బతుకమ్మకు నివేదించిన ప్రసాదాన్ని పంచుకున్నారు. చెరువులన్నీ పూలవనంగా మారాయి. అనంతరం పసుపు కుంకుమలు పంచుకున్నారు. వారు తెచ్చిన పులిహోర, మలీద ముద్దలను పంచుకున్నారు. వచ్చే సంవత్సరం మళ్లీ రావే బతుకమ్మ అని పాటలు పాడుతూ ఉత్సవాలు నిర్వహించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద రావు, రెండో సీఐ లింగమూర్తి ఆదేశాల మేరకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



## గణేష్‌నగర్ దుర్గాదేవి దర్శించుకుని పూజలు చేసిన ఎమ్మెల్యే

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** రామగుండం నియోజక వర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సోమవారం రాత్రి కాలనిలోని గణేష్ నగర్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నవరాత్రులు భక్తి, శక్తి సంప్రాదాయం, సాంస్కృతిక విలువలకు ప్రతీకయని, ఇలాంటి పూజలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. భక్తులు ఎంతో విశ్వాసంతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలను అభినందించారు. ఆనంతరం సద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కమిటీ అధ్యక్షుడు అయిరెడ్డి సంపత్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఆయన వెంటనే కాంగ్రెస్ శ్రేణులు గుండెటి రాజేశ్, మారెల్లి రాజిరెడ్డి, సదానందం, దేవనపల్లి చక్రపాణి, కండె రవి, అనుము రాములు, రాజేషం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వీఆర్, ప్రణవ్ కాంట్రాక్టు కార్మికులకు ఉచిత వైద్య శిబిరం




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ–2 ఏరియాలోని ఆర్‌వీఆర్, ప్రణవ్ ఓబీ ఆఫ్ లోడింగ్ క్యాంప్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు వైద్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ కార్మికుల కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, ఓసీపీ–3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, డాక్టర్ సాహితి, మేనేజర్ లక్ష్మణ్ రావు, సీనియర్ పీఓ సాధన్, సంక్షేమాధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.




## దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

### దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ చేసిన గుర్రాల దంపతులు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, దుర్గామాత దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి నేత మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం లావణ్య కోరారు. మంగళవారం చత్రపతి శివాజీ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాతశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గుర్రాల మల్లేశం లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. చత్రపతి శివాజీ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల తిరుపతి, ముదిరాజ్ సంఘం కార్యదర్శి కంకణాల సతీష్, యూత్ అధ్యక్షులు భరత్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి ఉస్థేం వినయ్, ఉస్తం విజయ్ తో పాటు మహిళలు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మాతృమూరికి నివాళి

### పెద్దకర్మకు మంత్రితో హాజరైన మండల నేతలు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు మాతృమూర్తి ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, మంగళవారం హైదరాబాదులో పెద్దకర్మ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు మండల కాంగ్రెస్ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్, మినుపాల ప్రకాష్ రావు,రాష్ట్ర కాంగ్రెస్ యూత్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, మాజీ సర్పంచ్ కోడం అజయ్, మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి వరప్రసాద్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, మల్లారెడ్డి తదితరులు హాజరై ప్రేమలత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## దుర్గామాత అమ్మవారికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** దేవినవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా మంగళవారం ఓదెల మండలం పిట్టలఎల్లయ్యపల్లి మరియు ఓదెల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవ కమిటి..

### అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ రామగుండం ఏ–పవర్‌హౌస్ లో జైదుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్టీపీసీ పరిధిలో ఏర్పాటు చేసిన బ్రదర్స్ యూత్, త్రిశూల్ యూత్, హిందూ వాహిని, భవాని యూత్, హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో దుర్గామాత మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### కరీంనగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని కరీంనగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ కేశవ నగర్‌శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా బాను చందర్ పాల్గొని ఆయన మాట్లాడారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె రామదొరైరెడ్డి, ముత్యాల బాలయ్య, జిల్లా గుండేటి దిలీప్, సారంగపాణి, కందుల నరహరి, దావు రాజిరెడ్డి, ముదాం సత్తయ్య, మూకిరి రాజు, ఆకుల శశికుమార్, కుమార్ గౌడ్, మారేపల్లి శ్రీనివాస్, గంధం శంకర్,లింగం నాయక్, నాగేందర్, అనిల్ కుమార్, దూడపాక కుమార్‌లు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**మంథని, (జనంసాక్షి) :** మంథని డివిజన్ పరిధిలోని మంథని, కమాన్ పూర్, రామగిరి, ముత్తారం అన్ని మండలాల్లో, గ్రామాలలో సోమవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాం బతుకమ్మ పండగ. భాద్ర ప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభం కాగా ఈ సంబురాలు తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి, చామంతి.. వంటి రంగు రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి మహిళ లంతా ఒక చోటకు చేరి ఆటపాటలతో సందడి దళాలు, నువ్వులు, పల్లీలు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. బతు కమ్మ ఆట పూర్తి అయ్యాక తర్వాత ఈ ప్రసాదాన్ని ఒకరికొకరు వాయనం ఇచ్చి పుచ్చు కోడవంతో పాటు దగ్గర్లోని చెరువులు కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేయడంతో సద్దుల బతుకమ్మ సంబరాలు పూర్తి అయ్యింది. మందారం, గుమ్మడి, గునుగు, బంతి, చామంతి, సీతమ్మ జడలు వంటి రకరకాల అందమైన పువ్వులతో బతుకమ్మలను పేర్చి.. దేవుని పూజ గదిలో ఉంచి ముందుగా పూజ చేశారు. ఆ తర్వాత సాయంత్రం వాటిని ఊరిలో ఒక చోటకు చేర్చి ఆడిపాడి బతుకమ్మకి స్వాగతం చెప్పారు.





## తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**బోధన్, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) :**
తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నికను సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జంబిశెట్టి శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా కె జమున, వెంకటేష్, ఫహీం, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎన్ నరసయ్య, హైమద్, అప్రోచ్ ఖాన్, జిల్లా కోశాధికారిగా ఎస్కే జలాల్, జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి రఫీ, ఫాహీమ్, వెంకటేష్, హైమద్, కృష్ణ, సుల్తాన్, కే రవి, సతీష్, ఎస్కే మస్తాన్ లను ఎన్నుకున్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా విఠల్ గౌడ్

ఎడపల్లి, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) :



జాతీయ బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎడపల్లి మండలం తానాకలాన్ గ్రామానికి చెందిన అమర విఠల్ గౌడ్ నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. సంఘం పటిష్టతకు పని చేయాలని, బహుజనుల సమస్యలపై పోరాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి పోతంకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ ఠాకూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. రేవంత్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ శ్యామ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్, సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, శివకుమార్ ముదిరాజ్, కార్యదర్శులు పాక సురేష్, చింతకాయల రాజు, సుభాష్ పద్మ, అధికార ప్రతినిధి ఆమంది ప్రవీణ్ కుమార్, బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, ప్రధాన కార్యదర్శి సరిత, సీనియర్ నాయకులు మొండి అశోక్, ఆలె శ్యామ్ కుమార్, శివ, కృష్ణ మోహన్ శుభాకాంక్షలు తెలిపారు.



మండల కేంద్రలో నవరాత్రి ఉత్సవాల సందర్భంలో భాగంగా గోపాల్‌పేట్ గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

నాగిరెడ్డిపేట్, జనం సాక్షి



## ఆర్ఎస్ఎస్ శతాబ్ద ఆవిర్భావ ఉత్సవాలు

**భారీ ఎత్తున ఇంటికొకరు చొప్పున కదిలి వచ్చిన ప్రజలు.**

**పోరుమల్ల గ్రామంలో అంబరాన్ని అంటిన సభ**

**మేడిపల్లి,సెప్టెంబర్30(జనంసాక్షి):**
ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిఅయినా సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పోరుమల్ల లో దసరా ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య వక్తగా వచ్చేసిన శ్రీ గంటా తిరుమల గారు తెలంగాణ ప్రాంత సహవ్యవస్థ ప్రముఖ మాట్లాడుతూ దసరా పండుగ ప్రాశస్త్యా సంఘటతమైన శక్తి ఉపాసన అన్నారు. హిందూ సమాజం కూడా సంఘటితమై శక్తిని ఉపాశించినప్పుడే సమాజంలో ఉన్న లోపాలు తొలిగిపోతాయన్నారు. ఈ శతాబ్ది సందర్భంగా హిందూ సమాజం లో ఆర్ఎస్ఎస్ సామాజిక మార్పు కొరకు సూచిస్తున్న పంచ పరివర్తన్ కుటుంబ ప్రబోధన్,సామాజిక సమరసత, స్వదేశీ జీవన శైలి,పౌర నియమాలు మరియు పర్యావరణ పరిరక్షణ పాటించాలన్నారు. ఈ ఉత్సవంలో భారీ ఎత్తున స్వయం సేవకులు గనవేశతో పదసంచాలన్ లో పాల్గొన్నారు.

## మల్లూరు లో అట్ల బతుకమ్మ వేడుకలు



**నిజాంసాగర్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
నిజం సాగర్ మండలంలోని సద్దుల బతుకమ్మ పండుగను మంగళవారం నాడు గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి ఆడపడుచులు రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. సాయంత్రం తమ తమ గల్లీ కూడాలలో ఆటపాటలతో బతుకమ్మలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ఊర చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇంటి నుండి తెచ్చుకున్న ప్రసాదాలను చెరువు కట్టపై ఆరగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకులు సుదిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామస్తులు పెద్ద అంజయ్య, బుడిమే శ్రీనివాస్, బండారి రాజు, గొల్ల హనుమాన్లు, బుడిమే మైసయ్య, బింగి శేఖర్ , పురటి విట్టల్ సాకలి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ లో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు జన్మదిన వేడుకలు

**సైదాపూర్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
సైదాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే కోడికల సతీష్ బాబు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు బిల్ల వెంకట్రెడ్డి మండల బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చలిమల రాజేశ్వర్ రెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం ఉపాధ్యక్షులు పైడిమల్ల తిరుపతి గౌడ్ పసిక మోహన్ రెడ్డి అరవింద్ తదితరులు పాల్గొన్నారు





## పౌరహక్కుల దినోత్సవానికీ అధికారులు కరువు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30( జనం సాక్షి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో దళితుల రక్షణ కొరకు భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మండలాలతోపాటు నెల కుక్క గ్రామాన్ని. తీసుకొని సివిలైన్స్ డే నిర్వహించాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వైఖరితో హాజరు కాకపోవడం దళితులను అవమానపరిచిన అధికారులు. అని అంటున్నారు దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 16 శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కాలేకపోయారు దళితుల సమస్యలు విని పరిష్కరించేటువంటి బాధ్యత ప్రభుత్వ అధికారుల కదా అని దళితులు అంటున్నారు



# ఎన్నికల కోడ్ అమలు విగ్రహాలు మూసివేత

**పిట్లం సెప్టెంబర్,30(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో గ్రామాలలో ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పిట్లం మండలంలో పంచాయతీ కార్యదర్శి బలరాం ఆధ్వర్యంలో కోడ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల జెండాలను, పార్టీ ప్రముఖుల విగ్రహాలను మూసివేస్తున్నారు. హోర్డింగ్లను తొలగిస్తున్నారు. దీంతో గ్రామాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది, గ్రామాలలో ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలుకు అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ వారికి సహకరించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**బోధన్, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ శ్రీ గింజుపల్లి శరత్ ఆధ్వర్యంలో మంగళవారం మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి శ్రీనివాస్ చారి 2024-2025 సంవత్సరపు ఆడిట్ లెక్కల ప్రకారం వార్షిక నివేదికను మరియు 25-26 సం. అర్థ వార్షిక నివేదిక చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను సొసైటీ పరిధిలో ప్రారంభించాలని,.ప్రతి క్వింటా కి 500 రూ. బోనస్ ఇవ్వాలని, వర్షాలకు నీట మునిగిన పంటకి నష్ట పరిహారం అందించాలని, సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గింజుపల్లి శరత్, సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పాట ఆవిష్కరణ

కమ్మర్పల్లి30సెప్టెంబర్(జనంసాక్షి)
మండల కేంద్రంలోని మహిళా భవనంలో మంగళవారం రోజున కోలమ్మ కోలో బతుకమ్మ కోలో పాటను నిర్మాత సుంకరీ విజయ్ కుమార్, పాట రచయిత కొత్తపల్లి సాగర్ ఆధ్వర్యంలో నిర్మించిన పాటను ఎస్సై జి. అనిల్ రెడ్డి,మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఐకెపి ఎపిఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పండగ బతుకమ్మ ప్రజల జీవన విధానంలో భాగమైన ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగని అన్నారు.సంస్కృతి సంప్రదాయాలను కాపాడే ఇలాంటి పాటలు నిర్మించిన నిర్మాత సుంకరి విజయ్ కుమార్,రచయిత కొత్తపల్లి సాగర్ హృదయపూర్వక ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ మునుముందు కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల పాటలను అందించాలని అభిలాషించారు. అనంతరం మహిళలందరూ కలిసి బతకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఉల్లాసంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగిన సాలూర మహాజన సంఘు సమావేశం

బోధన్, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలో మంగళవారం సహకార సంఘం మహాజన సభ చైర్మన్ అల్లే జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. జరిగింది .ఈ సమావేశంలో 2024-25, అడిట్ రిపోర్ట్ ప్రకారం వార్షిక నివేదిక ఆమోదము, 2025-26 అర్థవార్షిక సంబంధించిన జమా ఖర్చుల వివరాలు అందజేశారు. వాటికి సబ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ బస్వంత్ రావు , వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, డైరెక్టర్లు శివకాంత్ పటేల్ , రామకృష్ణ , హాట్లప్పా , భూమయ్య, సాయిలు, %వీ%.గంగారం దేవేందర్ పటేల్,రైతులు కన్నె సాయిరెడ్డి, లోకపు లక్ష్మణ్, దాసరి శంకర్, ఇల్తేపూ గంగారం, వీరేష్ పటేల్, శివరాజ్, నాగ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.






## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...” పల్లెల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, బేగంపూర్, పెద్ద కొడప్గల్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల శివారుల నుంచి గునుగు పువ్వు, అడవి నుంచి తంగేడు, టేకు, రాషారంగేడి పువ్వులతో పాటు బంతి, సీతమ్మజడ పువ్వులను సేకరించి బతుకమ్మలను పేర్చారు. మధ్యాహ్నం నుంచి ప్రధాన వీధులలో బతుకమ్మలను ఉంచి “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...” అంటూ పాడి ఆడారు. బతుకమ్మ, జానపద డిజే పాటలకు కోలాటం ఆడారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం రాకపోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతుల ప్రధానం

మంథని, (జనంసాక్షి) :
సద్దుల బతుకమ్మ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని సబ్ స్టేషన్ ఏరియాలో సోమవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తీరు ఒక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా బొద్దుపల్లి లక్ష్మి రాయమల్లు బతుకమ్మ మొదటి బహుమతి సాధించగా.. నామని వేణు వాణి బతుకమ్మ రెండో బహుమతి, బండారి నాగమ్మ రాజయ్య బతుకమ్మ మూడో బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్ సతీమణి విజయ, ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి లు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ని వేణు క్లాత్ షోరూం వారు స్పాన్సర్ చేయగా, రెండవ బహుమతి వినూత్న క్లాత్ షోరూం వారు, మూడో బహుమతి బొమ్మిడి ఫ్యాషన్స్ వారు స్పాన్సర్ చేశారు. అలాగే బతుకమ్మలు పేర్చిన ఆడపడుచులందరికీ ప్రోత్సాహక బహుమతులను శ్రీ రాజరాజేశ్వర కంగన్ హాల్ అండ్ జనరల్ స్టోర్ గుల్లం జ్యోతి సతీష్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్ని రెడ్డి కిషన్ రెడ్డి దంపతులతో పాటు కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇగ్బాల్, మల్యాల మహేష్, ఆ ఏరియా కు చెందిన పెద్దలతో పాటు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 84వ సర్వసభ్య సమావేశం..

## జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్..

**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 84వ సాధారణ సర్వసభ సమావేశము అధ్యక్షులు పొనగంటి సంపత్ అధ్యక్షతన పట్టణంలోని సీడ్ ప్లాంట్ లొ మంగళవారం ఉదయము 11 గంటలకు నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార సంగం అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ మన సంఘం ఇప్పటికీ అభివృద్ధి బాటలో ఉంది అంటే దానికి కారణం రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించడమే అన్నారు.రైతులు సకాలంలో చెల్లించిన అప్పుపై వారికి ప్రభుత్వం నుండి 3% వడ్డీ రాయితీ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ సమావేశానికి సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి,మి రుపాల తిరుపతిరావు,, పోల్సాని లింగ రావు,గుజ్జు రాజశేఖర్ రావు, శ్రీమతి బిట్ల రమాదేవి,పోతుల సమ్మయ్య, కుమార్, శ్రీమతి తక్కలపల్లి రాధిక, ఎజ్జ తిరుపతి, శ్రీమతి పింగిలి శ్రీలత, మర్రిపల్లి రాజయ్య, సంఘ సభ్యులు శ్రేయోభిలాషులు పత్రికా విలేకరులు సంఘం సీఈవో వి.రవీందర్, అకౌం టెంట్ తిరుపతి, సంగం సిబ్బంది, సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### ఉషు ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలలో

# సత్తా చాటిన గంభీరావుపేట క్రీడాకారులు..

**గంభీరావుపేట సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
రాష్ట్ర స్థాయి క్రీడా సమైక్య అధ్వర్యంలో మహబూబాబాద్ లో జరిగిన ఉషు అండర్ 17 మరియు 19 బాలబాలికల ఎంపిక పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన క్రీడాకారులు ఉషు లో సన్ ద అండర్ 19 బాలికల విభాగంలో -40 అశ్విని బంగారు పథకం -48 కనక లక్ష్మి కాంస్య పథకం -60 శ్రీవాణి బంగారు పథకం బాలుర విభాగం లో -80 శశిధర్ బంగారు పథకం అండర్ 17 బాలికల విభాగం లో -36 కే జి విభాగం లో సాన్విత వెండి పథకం -45 కేజీ విభాగం లో అనూష వెండి పథకం - 70 కేజీ విభాగం లో అఖిలాండేశ్వరి బంగారు పథకం మరియు బాలుర విభాగం లో -40 కేజీ విభాగం లో రాహుల్ వెండి పథకం -45 కేజీ విభాగం లో శ్రీరామ్ వెండి పథకలు సాధించారు అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉషు కార్యదర్శి విక్రం తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించిన



క్రీడాకారులను మరియు సైమా అకాడమీ కోచ్ విక్రం ని డి వై ఎస్ ఓ అజ్మీరా రాం దాస్, సిరిసిల్ల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, గంభీరావుపేట ఎం ఈ ఓ గంగారాం, జడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు, దమ్మన్నపేట మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల పి ఈ టి లు బాను, మంజుల, ఉమ్మడి జిల్లా ఉషు అధ్యక్షులు విద్య సాగర్, సైమా అకాడమీ కోచ్ లు క్రీడాకారులు, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, గంభీరావుపేట వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ అభినందించారు.



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**పిట్లం సెప్టెంబర్,30(జనం సాక్షి)**
మండల కేంద్రంలోని సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ ఆడపడుచులకు ప్రీతి పాత్రమైన పండగ బతుకమ్మ పండగ తొమ్మిది రోజుల పాటు జరిగే వేడుకలో చివరి రోజు సద్దుల బతుకమ్మకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఆడబిడ్డలు బతుకమ్మలు పేర్చడానికి రకరకాల పూలు తెచ్చి, భక్తి శ్రద్ధలతో పేర్చి, ఆటపాటలతో గౌరమ్మను కొలుస్తారు దీంతో గ్రామంలో వాడ వాడల్లో పండగ కళ సంతరించుకున్నాయి

**ఆఖరి రోజుకే ప్రాధాన్యం**

బతుకమ్మ పండుగలో ఆఖరి 9 వ రోజు సద్దుల బతుకమ్మ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సద్దుల బతుకమ్మకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. మహిళలు నిండు మనసారా గౌరమ్మ ను ఆరాధిస్తారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఆడి పాడుతారు. బతుకమ్మ వేడుకలు మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభం అవుతుంది, అటుకుల బతుకమ్మ, నాన్న బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, సద్దుల బతుకమ్మతో, తొమ్మిది రోజులు మహిళలు వివిధ రకాల రూపాలతో నైవేద్యాలతో బతుకమ్మను కొలుస్తారు. బతుకమ్మను వాకిట్లో పెట్టి చుట్టు పక్కన మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు చివరగా ఊరేగింపుగా చేరుకొని ఊర చెరువులో బతుకమ్మలను పూజించి నీటిలో నిమజ్జనం చేశారు.

# రుద్రంగి మండల కేంద్రంలో రాష్ట ప్రభుత్వ విప్ ఆది పర్యటన

## పలు అమ్మ వారి మండపాలను దర్శించిన విప్

**రుద్రంగి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో పర్యటించారు.మండల కేంద్రంలో పలు దుర్గ దేవి అమ్మవారి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దయతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమ్ జలపతి,మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,తర్రె మనోహర్,తర్రె లింగం,ఎర్రం గంగ నరసయ్య,గండి నారాయణ, కొమిరే శంకర్, సామ మోహన్ రెడ్డి,సుర యాదయ్య,గడ్డం స్వామి, పల్లి గంగాధర్,కేసిరెడ్డి నర్సారెడ్డి,మోతే నరసయ్య,ఇప్ప మహేష్,వడ్ల నారాయణ, బాపురావు, అక్కనపల్లి శ్రీనివాస్,ఎర్రం రాజ లింగం, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల శ్రీనివాస్, కట్కూరి దాసు,పూదరి మహిపాల్, గండి అశోక్, శీలం పరశురాం, దాసరి గంగా రాజం, ఎల్లాల లక్పతి, పల్లి తిరుపతి తదితరులు ఉన్నారు.



# ముగ్గురు పిల్లలుంటే అనర్హులే..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలుంటే అనర్హత వేటు నిబంధన ఈ ఎన్నికల్లోనూ అమలు కానుంది.దీన్ని సడలించేందుకు పంచాయతీరాజ్‌శాఖ ప్రతిపాదనలు సమర్పించినా జనాభా లెక్కలపై శాస్త్రీయ సమాచారం లేదనే కారణంతో ప్రభుత్వం తొలుత తిరస్కరించింది. ఆ తర్వాత ఇటీవల పునరాలోచన చేసినా శాసనసభలో చట్టాన్ని సవరించాల్సి ఉన్నందున సమయాభావం కారణంగా జరపలేదు.దీంతో ముగ్గురు పిల్లలున్నవారు ఈ ఎన్నికల్లో పోటీకి అనర్హులని అధికారులు ప్రకటించారు.

# పదోన్నతి పొందిన శ్రీనివాస్ సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..



**గంభీరావుపేట సెప్టెంబర్ 30 (జనంసాక్షి ):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ఇటీవల పదోన్నతి పొందిన ఎం శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు ఈరిగి భాను, ఎల్లయ్య, నర్సింలు, పరశురాములు, రాజ మల్లయ్య తిరుపతి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 ( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా వివిధ గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ఫేక్సీలను తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా పొలిటికల్స్ నాయకులు వాల్ రైటింగ్ గాని పోస్టల్ గాని ప్రభుత్వం అనుమతులు లేనిది వేయకూడదని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.



# దసరా, గాంధీ జయంతి ఒకే రోజు కోళ్లు గొర్లు కోసుడా మధ్య షాపులు తీసుడా మూసుడా..

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**
సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ పండుగకు పెద్దలు పిల్లలు బంధువులు. కలిసి చేసుకునే ఈ పండుగ గాంధీ జయంతి రోజు రావడం జనాల్లో చాలా. ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఎందుకనగా గాంధీ జయంతి రోజు కోళ్లు మేకలు గొర్రెలు కోయడం మరియు మద్యం అమ్మకాలు నిషేధం.అసలు దసరా రోజు ఈ కోళ్లు గొర్లు కోస్తారా వైన్ షాపులు తీస్తారా అనేది అధికారులు చూసి చూడనట్టు ఉంటారా.ఒకవేళ దొడ్డిదారిన ఇవి అమ్మితే వారిని సీజ్ చేస్తారా చూసి చూడనట్టు ఊరుకుంటారా అధికారులు.అసలు ఆరోజు గవర్నమెంట్ హాలిడే అని అధికారులు ఫోన్ స్విచాఫ్ పెడతారా లేకపోతే ఈ విషయంపై స్పందిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.అసలు ఏం జరగబోతుంది అనేది అక్టోబర్ 2వ తేదీ వరకు వేచి చూద్దాం,

